www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 ఏప్రిల్ 2023 | 5 | పశ్చిమ గోదావరి

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి - వీరవాసరం

స్థానిక ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్ నిధుల నిర్వహణలో అవకతవకలపై డివైఇఒ శ్రీరామ్ మంగళవారం విచారణ చేపట్టారు. స్కూల్‌కు చెందిన పనికిరాని పుస్తకాలు, వస్తువులు అమ్మగా వచ్చిన నగదును ప్రధానోపాధ్యాయిని బి.ప్రభామంజిరి తన సొంత ఖాతాలో వేసుకున్నారంటూ వైసిపి నాయకుడు మద్దాల అప్పారావు స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు వచ్చిన విద్యాశాఖాధికారుల తీరు పట్ల అప్పారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారి రికార్డులు పరిశీలించి వాస్తవాలు గ్రహించకుండా తనను సాక్ష్యాలు చూపించమనడం దారుణమన్నారు. నిబంధనల ప్రకారం వేలం పాట పెట్టకుండా పనికిరాని వస్తువులను అమ్మినట్టు స్పష్టమవుతున్నా ఆ దిశగా చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సి ఉందన్నారు. విద్యా కమిటీ సమావేశం కోరం లేకుండానే తీర్మానాలు ఆమోదిస్తున్నారన్నారు. ప్రధానోపాధ్యాయినిపై చర్యలు తీసుకోనిపక్షంలో హైస్కూల్‌లో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

గూ(గో)డు.. వినండయ్యా..!

సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం జనం ఎదురుచూపులు
రెండు జిల్లాల్లో దాదాపు 13 వేల దరఖాస్తులు పెండింగ్
జిల్లా పరిషత్ సమావేశంలోనూ ప్రజాప్రతినిధులు గగ్గోలు
జగనన్న లేఅవుట్లలో ఇళ్లపైనే ప్రభుత్వం దృష్టి
తమ పరిస్థితి ఏమిటంటూ సొంత స్థలాల పేదలు నిర్వేదం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్థలం ఉండి, అందులో సొంతిల్లు నిర్మించుకోవాలని చూస్తున్న వేలాది పేద కుటుంబాల ఆశలు అడిశయాలుగానే మిగిలిపోతున్నాయి. ఇళ్ల నిర్మాణం కోసం జనం చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండు జిల్లాల్లోనూ పెద్దఎత్తున ఇళ్ల స్థలాలిచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వం లబ్ధిదారులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తోంది. అత్యధిక లేఅవుట్లలో మెరక పనులు పూర్తికాకపోవడం, తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన పూర్తికాకపోవడం, స్థలాలు ఊరికి దూరంగా ఉండటంతో ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. అదే క్రమంలో సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలని చూస్తున్న పేద కుటుంబాలు రెండు జిల్లాల్లోనూ 13 వేల వరకూ ఉన్నాయి. ఏలూరులో ఎనిమిది వేలు, పశ్చిమలో ఐదు వేల దరఖాస్తులు ఇళ్ల నిర్మాణం కోసం వచ్చినట్లు తెలుస్తోంది. వీరంతా ప్రభుత్వం కొంత సాయం అందిస్తే ఇల్లు కట్టుకోవాలని చూస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వీరి గురించి పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి కొంత అవకాశం కల్పించినా కొంతకాలంగా ఆ ప్రక్రియ

పూర్తిగా నిలిపివేసింది. ఆన్‌లైన్ పూర్తయ్యి ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉలుకుపలుకూ లేకుండాపోయింది. దీంతో దరఖాస్తుదారులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఇళ్ల నిర్మాణం చేసుకునే అర్హులైన పేదలకు ప్రభుత్వం రూ.లక్షా 80 వేలు సాయం అందిస్తోంది. ప్రభుత్వ సాయం అందితే మిగిలిన సొమ్ము అప్పు చేసైనా ఇంటి నిర్మాణం చేసుకోవాలని దరఖాస్తుదారులంతా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి మాత్రం సరైన స్పందన లేకుండాపోయింది. ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు ఇదే విషయమై ప్రశ్నించిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వానికి డిపిఆర్‌లు పంపించమని చెప్పిందని, త్వరలో ఇళ్ల నిర్మాణాలకు అవకాశం ఉంటుందని అధికారులు సమాధానం చెప్పినప్పటికీ ప్రజాప్రతినిధులు సంతృప్తి చెందిన పరిస్థితి లేదు. ఎందుకంటే గత కొంతకాలంగా ఇదేవిధంగా చెబుతుండటంతో ఏఒక్కరికీ నమ్మకం కలగడం లేదు.

దిగిపోయేటప్పుడు ఇస్తే ఇబ్బందులే..

ప్రస్తుత ప్రభుత్వానికి మరో ఏడాది మాత్రమే పాలదనా అవకాశం ఉంది. మరో ఆరు నెలలకు ఎన్నికల కోలాహలం మొదలవుతుంది. వెంటనే సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకునేవారికి అవకాశమిస్తే ఎన్నికల సమయానికి పూర్తవుతాయి. అలాకాకుండా ఎన్నికల ముందు అనుమతిస్తే బిల్లులు వచ్చే పరిస్థితి ఉండదని ఇల్లు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. గడిచిన టిడిపి పాలనలో ఆఖరి ఏడాదిలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇప్పటికీ బిల్లులు రాని పరిస్థితి ఉంది. అప్పట్లో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా వైసిపి ప్రభుత్వం పక్కన పెట్టేసింది. దీంతో ఎంతోమంది లబ్ధిదారులు అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ విధంగా జరగకూడదంటే ప్రభుత్వం త్వరితగతిన అనుమతిస్తే సొంతింటి కల నెరవేర్చుకుంటామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నందున వెంటనే అనుమతివ్వాలని అంతా ఎదురుచూస్తున్నారు. మొదటి ఫేజ్‌లో సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి సాయం అందలేదని ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. వెంటనే ఆ సొమ్ము విడుదల చేయాలని ఇళ్లనిర్మాణదారులు కోరుతున్నారు.

పాలకోడేరులో నిరసన తెలియజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ఉపాధ్యాయులపై కక్ష సాధింపు తగదు

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి - ఫ్యాప్టో ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - పాలకోడేరు

పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ దుందుడుకు చర్యలను ఫ్యాప్టో తీవ్రంగా ఖండించింది. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ఎంఆర్‌సిలో సోషల్ ఆడిట్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వలేదని, ఇచ్చిన పుస్తకాలూ విడతలవారీ ఇచ్చారని గుర్తు చేశారు. కొన్ని పుస్తకాలైతే విద్యా విద్యాసంవత్సరం ముగుస్తున్నా రాలేదని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇచ్చిన బూట్లు కొలతలకు సరిపడా లేకపోవడం, నాణ్యత లేని బ్యాగ్‌లిచ్చారని, ఈ లోపాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విజయనగరం జిల్లాలో ఉపాధ్యాయులు, అధికారులపై విధించిన అక్రమ సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కెఎస్ఆర్‌కె.ప్రసాద్, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.మహంకాళి, బి.పాండురంగారావు, శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకొల్లు: ఉపాధ్యాయులపై విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ చర్యలను ఖండిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన స్థానిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.రాజశేఖర్ మాట్లాడారు. ఒక అధికారి మార్గదర్శకునిగా ఉండాలే తప్ప ఒక నియంతగా వ్యవహరించకూడదన్నారు.

కాళ్ల: పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య అన్నారు.

పాలకొల్లులో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. లక్ష్మీనరసింహపురం ప్రాథమికోన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.సీతాదేవి, కె.కృష్ణమూర్తి, ఎన్ఎ.నరసింహరాజు, పివిఎల్.గ్లోరీ, గీతావరలక్ష్మి, ఎస్.రామాంజనేయులు, బి.వెంకటరత్నం, కె.భవానీప్రసాద్ పాల్గొన్నారు.

యలమంచిలి: పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలను ఖండిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన మంగళవారం మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వలేదని, కొన్ని పుస్తకాలు ఇప్పటికీ ఇవ్వలేదని, దీనికి ప్రవీణ్‌ప్రకాష్, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు ప్రసాద్, సరళ్ల లక్ష్మి, కుడిపూడి సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, మల్లుల శ్రీధర్, చింత సత్యనారాయణ, గొర్రెల మాధవి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి జెఎసి అమరావతి జిల్లా ఛైర్మన్ శివశంకర్
కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

ధర్నాలో నినదిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నోఏళ్ల నుంచి ఎటువంటి భద్రతా లేకుండా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపి జెఎసి అమరావతి జిల్లా ఛైర్మన్ ఎస్.శివశంకర్ డిమాండ్ చేశారు. ఎపి జెఎసి అమరావతి రెండోదశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా కలెక్టరేట్ వద్ద కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు పునరుద్ధరించాలని కోరారు. జిఒ నెం.25ను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బదిలీల సౌకర్యంతోపాటు వార్షిక ఇంక్రిమెంటు ఇవ్వాలి కోరారు. సీనియార్టీ ప్రాతిపదికన వేతనాలు ఇవ్వాలని , రెగ్యులర్ ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ ఇవ్వాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని, సాధారణ, మెడికల్ లీవుల సౌకర్యం కల్పించాలని, అర్హత, సీనియార్టీని బట్టి ఉద్యోగోన్నతులు కల్పించాలని నినదించారు. కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.కృష్ణమోహన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.జేమ్స్ గాబ్రియేలు, ఎపి జెఎసి అమరావతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఫణి, ఆర్‌టిసి యూనియన్ నాయకులు ఎ.సత్యనారాయణ, ఎపిఆర్ఎస్ఎ జిల్లా కార్యదర్శి ప్రసాదరాజు, కలెక్టరేట్ సీనియర్ సహాయకులు వివి.పెద్దిరాజు, పి.జగన్మోహన్, సిబ్బంది, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మెడికల్ నాయకులు ఎన్.ప్రకాష్‌బాబు, వై.మోహన్, పంచాయతీరాజ్ శాఖ నాయకులు పి.శ్వేత, పబ్లిక్ హెల్త్ నాయకులు జి.మంగరావు, కె.ఏసు, ఎన్.విశ్వనాథ్, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మే నెలాఖరుకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

జగనన్న కాలనీల పరిశీలనలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - గణపవరం

మే నెలాఖరుకు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మండలంలో గణపవరం, పిప్పర గ్రామాల్లోని జగనన్న కాలనీలను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ గణపవరం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం ఎందుకు ఆలస్యమవుతుందని అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులకు నీరు, విద్యుత్ వసతి లేకపోవడంతో ఆలస్యమవుతుందని వివరించారు. కాలనీకి వెళ్లేందుకు వెంటనే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, నీటి వసతికి చెరువు నిర్మాణం చేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న కాలనీలో లబ్ధిదారులు త్వరత గతిలో ఇల్ల నిర్మాణం చేయడానికి అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. పిప్పర కాలనీలో లబ్ధిదారులకు అన్ని వసతులూ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ హరినాథ్‌రాజు, హౌసింగ్ జెఇ ఎమ్‌డి గౌస్‌పాషా, గణపవరం పంచాయతీ కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్, సరిపల్లి పంచాయతీ కార్యదర్శి డి.రామాంజనేయులు, గణపవరం సర్పంచి మూల అలంకారం, సరిపల్లి సర్పంచి చనుమూరి లక్ష్మీభవాని, పిప్పర సర్పంచి కాకర బేబీ, కార్యదర్శి జి.బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిప్పర జగనన్న కాలనీలో నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రశాంతి

కోవిడ్ పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

కోవిడ్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, లక్షణాలు ఉన్నవారికి విధిగా కోవిడ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్షించారు. పాజిటివ్ వస్తే వెంటనే ఐసోలేట్ చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలన్నారు. ప్రయిమరీ కాంటాక్ట్స్‌కు జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి వైద్యాధికారీ మాస్క్ ధరించి ప్రజలకు సందేశం పంపాలన్నారు. గర్భిణులను అప్రమత్తం చేయడంతో పాటు విధిగా మాస్కు ధరించేలా చూడాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా చాలా తక్కువ మందికి వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్ఒ డి.మహేశ్వరరావు, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి కెసిహెచ్ అప్పారావు, అడిషనల్ డిఎంహెచ్ఒ బి.భాను నాయక్ పాల్గొన్నారు.

ఎపి సీడ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తణుకు ఎపి సీడ్స్‌లో కాంట్రాక్టు విధానం రద్దుచేసి, కార్మికులను పనిలోకి తీసుకుని, కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల అధికారులకు సిఐటియు బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సీడ్స్‌లో సంవత్సరాల తరబడి పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా టెండర్ విధానం పెట్టి కార్మికులను వేధించడం సరికాదన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా పిఎఫ్, ఇఎస్ఐ వంటి సదుపాయాలు లేకుండా, యూనియన్ పెట్టుకోవడమే నేరంగా భావించి ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. సిఐటియు కార్మికుల ఆందోళనకు పూర్తి మద్దతిస్తుందన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లో నిరసన చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు, లారెన్స్ కుమారి, డేగల నాగు, మునియా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణంరాజు

నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి

ప్రజాశక్తి - తణుకురూరల్

పరిశోధనలు కొత్త పుంతలు తొక్కినప్పుడే మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం నుండి.. అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని సాకేత్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్, కామర్స్, కళ్యాణ్ ముంబై రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.కృష్ణంరాజు అన్నారు. స్థానిక ఎస్‌కెఎస్‌డి మహిళా డిగ్రీ, పిజీ(అటానమస్) కళాశాలలో నాక్, ఐక్యూఎసి ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో పరిశోధనను పేటెంట్‌గా మార్చడం (కన్వర్షన్ ఆఫ్ రీసెర్చ్ ఇన్‌టూ పేటెంట్) అనే అంశంపై జాతీయ సదస్సు మంగళవారం రెండో రోజు ముగింపు సమావేశం కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ మనకు తెలిసిన అంశాన్ని నూతనంగా ఒక క్రమపద్ధతిలో అన్వేషించడమే పరిశోధన అని, కొత్త పరిష్కారాలు, కొత్త ఆలోచనలు ఆవిష్కరించడం చాలా అవసరమన్నారు. దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం పరిశోధనల దిశగా అడుగులు వేసి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. నిరంతర అన్వేషణే సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.శ్రీదేవి మాట్లాడుతూ పరిశోధన అనేది కేవలం అధ్యాపకులకే కాదు.. విద్యార్థులకూ అవసరమని, దేశం అభివృద్ధి చెందాలంటే పరిశోధన, సృజనాత్మకత, మేధో సంపద అవసరమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసరాలను గమనించుకుంటూ దానినే పరిశోధనా రంగంగా ఎంచుకోవచ్చునన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ముళ్లపూడి వెంకటకృష్ణారావు, కళాశాల పరిపాలనాధికారి డాక్టర్ డి.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలి

కౌలు రైతుల సంఘం

ప్రజాశక్తి - నరసాపురం రూరల్

జిల్లాలో తీరప్రాంత మండలాలైన నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి మండలాల్లో గత ఖరీఫ్‌లో వర్షాలు, వరదల వల్ల వరి రైతులెవరూ నాట్లు వేయలేదని, దీంతో రబీలో ముందస్తు సాగు చేపట్టారని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు తెలిపారు. మండలంలో మంగళవారం ఆయన పర్యటించి మాట్లాడారు. మల్లవరంలంక, రుస్తుంబాద, కొప్పర్రు, లింగనబోయినచర్ల, చిట్టవరం, సీతారామపురం తదితర గ్రామాల్లో ధాన్యం మాసూళ్లు చేసి ఇరవై రోజులైనా రైతుభరోసా కేంద్రాలు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టలేదన్నారు. ధాన్యం తరలించేందుకు వాహనాలు సమకూరక, ఉన్న వాహనాలు మిల్లుల వద్ద రోజులు తరబడి ఉండటంతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని తెలిపారు. మరోపక్క వాతావరణం బాగోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొంతమంది ధాన్యం బ్రోకర్లు కౌలు రైతుల వద్ద అయినకాడికి కొనేందుకు సిద్ధపడుతున్నారన్నారు. పాలకొల్లు, యలమంచిలి మండలాల్లో ముందస్తుగా ధాన్యం మాసూళ్లు అయినా ఇదే పరిస్థితి ఉందన్నారు. తక్షణం సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలురైతులు కోనా రత్నరాజు, అనసూరి సత్యనారాయణ, చింతపల్లి కోటేశ్వరరావు, రామనాథం శ్రీనివాస్, బందెల రవీంద్ర, జాన్ పెద్రిక్, ఇళ్ల శ్రీను, మేకా దావీదు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించి చట్టాలు అమలు చేయాలి

భవన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు

ప్రజాశక్తి - భీమవరం

సంక్షేమ బోర్డును పునరుద్ధరించి చట్టాలు అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు. భీమవరం సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం డి.కోటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన జిఒ 12, 14ను రద్దుచేసి కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు రూ.1240 కోట్లు కార్మిక కుటుంబాలకు, వారి అవసరాలకు ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించిందని విమర్శించారు. నిధులను సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై దాడి పెరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మండా సూరిబాబు, కేతా నాగాంజనేయులు, ఎర్రంశెట్టి సుబ్బరాజు, బాతు నాగరాజు, దొడ్డిపట్ల రాజు, జామి రమేష్, పసుపులేటి సత్తిబాబు మాట్లాడారు.

వలస కార్మికులకు ఎన్‌ఆర్‌టిఎస్ సేవలు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు

ఎపి నాన్ రెసిడెన్స్ తెలుగు సొసైటీ వలస కార్మికుల కోసం ఉచితంగా అనేక సేవలందిస్తోందని రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పద్మశ్రీ ఫంక్షన్ హాల్లో నాన్ రెసిడెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో విదేశాలకు వెళ్లే వారి కోసం సక్రమ వలసలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 హెల్ప్ లైన్, ప్రవాసాంధ్రుల భరోసా బీమా, ఉచిత అంబులెన్స్ సేవలు ఇలా అనేక సేవలందిస్తోందన్నారు. నకిలీ ఏజెంట్ల ద్వారా వెళ్లి మోసపోవద్దని తెలిపారు. విదేశాలకు ఎలా వెళ్లాలో తెలియకపోతే ఎపి ఎన్‌ఆర్‌టిఎస్‌ను సంప్రదించాలని తెలిపారు. ఉపాధి, ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లే కార్మికులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఎన్ ఆర్ టిఎస్ అధ్యక్షులు మేడపాటి వెంకట్ మాట్లాడుతూ ఎపిఎన్‌ఆర్‌టిఎస్ ఆధ్వర్యంలో గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకుంటున్న వలస కార్మికులు, ఆయా దేశాల నుండి తిరిగి వచ్చి మళ్లీ వెళ్లాలనుకుంటున్న వారి కోసం అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బిహెచ్ ఎలిషా, డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ కరీముల్లా షేక్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య, తహశీల్దార్ పిఎండి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపిపిది ఏకపక్ష ధోరణి

సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన

ఆచంట: ఎంపిపి ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ మంగళవారం జరిగిన మండల సర్వసభ సమావేశాన్ని సర్పంచులు, ఎంపిటిసిలు మూకుమ్మడిగా బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ మాట్లాడుతూ సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఎంపిపి సర్పంచులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఎంపిడిఒ కార్యాలయమంటే ప్రజా సమస్యలు పరిష్కరించే వేదికవ్వాలి గాని నిత్యం రాజకీయ వేదికలా ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఎంపిటిసిలకు నిధుల కేటాయింపులో పక్షపాత ధోరణితో వ్యవహరించి అభివృద్ధిని అడ్డకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై, స్థానిక ఎంఎల్ఎపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఎంపిటిసిలు ఉల్లం జ్యోతి, తప్పెట్ల విజయలక్ష్మి, యల్లమెల్లి బేబీ, ఏడిద రామలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోట సరోజినీ, జక్కంశెట్టి చంటి పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న పెదఅమిరం సర్పంచి సోమేశ్వరరావు

పెదఅమిరం పంచాయతీకి పురస్కారం

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం పంచాయతీ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించింది. ఉపాధి హామీ, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జీవనోపాధి - ఆదాయ అసమానత, పేదరిక నిర్మూలనలో, పేద, బలహీన అట్టడుగు వర్గాలకు ఉపాధి కల్పించడంలో పంచాయతీ కీలకంగా వ్యవహరించింది. ఉపాధి అవకాశాలు, సామాజిక రక్షణ, గృహాలు, ఆరోగ్యం, విద్యతో సహా ప్రాథమిక సేవలు పొందడం, పోషకాహారం, రుణాల కోసం వాతావరణాన్ని ప్రోత్సహించడం వంటి విషయాల్లో పెదఅమిరం గ్రామ పంచాయతీ ప్రధానంగా ఉంది. పెదఅమిరం గ్రామ పంచాయతీ ఉత్తమ పంచాయతీగా మండల స్థాయి అవార్డు సాధించింది. కాళ్ల ఎంపిపి పి.శిరీష విశ్వనాథరాజు, ఎంపిడిఒ స్వాతి గ్రామ సర్పంచి దొక్కు సోమేశ్వరరావును సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి సోమేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే కీలకమన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా పంకజాక్షన్ పుట్టినరోజు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జిల్లా లయన్స్ గవర్నర్ పంకజాక్షన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ వశిష్ట లియో క్లబ్ తరుపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పంకజాక్షన్ మరిన్ని సేవలు అందించాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. అంతర్జాతీయ లయన్స్ క్లబ్‌కు వంద డాలర్లు అందజేశారు. లార్డ్ ఆఫ్ లైఫ్ అనాథాశ్రమంలో పేపిన్నర్ ఫౌండేషన్ అధ్యక్షులు లయన్ పేపిన్నర్ మురళీ కృష్ణంరాజు సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రముఖ దంత వైద్యులు, లయన్ కమల ఎస్తేర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ అధ్యక్షులు మాధురి, సంపత్ ప్రజ్ఞ, సాయిశ్రుతి పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తుకు స్పందన'

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలిలో చిలుకూరివీధి, కంచరవీధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నామని సుంకర సీతారామ్ తెలిపారు. ఈ సందర్భంగా సుంకర సీతారామ్ మాట్లాడుతూ జెపిసి నేస్తం ద్వారా అగ్రవర్ణంలో నిరుపేదలకు ఆర్థిక సాయం అందించిన ఏకైక నాయకుడు జగనన్న ఒక్కరే అని కొనియాడారు. జగనన్న పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారూ సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు మన్నె సుబ్బారావు, దేవస్థానం అధ్యక్షులు బాలనాగు నరేష్, ఉప సర్పంచి ముల్లంగి వరప్రసాద్ పాల్గొన్నారు.

19 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

అన్నదాతలను దళారీ వ్యవస్థ నుంచి కాపాడేందుకు తేమ శాతం 19 ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమార్ తెలిపారు. మంగళవారం ఆచంట మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి దిగమర్తి సూర్యకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొడమంచిలిలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ప్రోటో కాల్ పాటించకుండా వైసిపి నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శని, ఆదివారాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఎర్రగొప్పుల నాగరాజు, తాతా శ్రీనివాస్, సర్పంచులు నేలపూడి బేబీ రామ్మోహనరావు, గుబ్బల మాధవరావు పాల్గొన్నారు.

20 ఎకరాల గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని సుమారు 20 ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతైంది. గడ్డివాము విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. స్థానికులు సకాలంలో స్పందించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో పాలకొల్లు నుంచి ఫైర్ ఇంజిన్ రప్పించి మంటలను అదుపు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కనే గోశాల ఉంది. దానిలో సుమారు 20 ఆవులను సంరక్షిస్తున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదానికి కారణాలు తెలియ రాలేదు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఫైర్ ఆఫీసర్ వైవి జానకిరామ్, సిబ్బంది గంగరాజు, శ్రీను, సూరిబాబు, పద్మారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్లు కోత

ప్రజాశక్తి - ఉండి

రోడ్ల అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించడం వల్ల రోడ్లు కోతకు గురవుతున్నాయని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్ గోపాలకృష్ణంరాజు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో కేంద్ర విపత్తు ఉపశమన నిధుల నుంచి సుమారు రూ.16 కోట్ల వ్యయంతో భీమవరం నుంచి తాడేపల్లిగూడెం రాష్ట్రీయ రహదారిని అభివృద్ధి చేశారని తెలిపారు. యండగండి లాకుల వద్ద రహదారి వెడల్పు చేసి అభివృద్ధి పరిచారని అయితే కాలువ వెంబడి సిమెంటు గోడ కట్టడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. కొన్నిచోట్ల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్లు కోతకు గురై పంట కాలువలోకి దిగబడిపోతోందని తెలిపారు. అధికారులు స్పందించి కాలువ వెంబడి సిమెంటు గోడలను నిర్మించి రోడ్లను పటిష్ట పరచాలని ఆయన కోరారు.

మతోన్మాద శక్తులపై పోరాడాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెనుగొండ

మతం ముసుగులో ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్న మతోన్మాద శక్తులపై ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్ఆర్‌కె విల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రతాప్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. హిందుత్వ మతోన్మాదం ప్రమాదం అంశాన్ని నాగేశ్వరరావు కార్యకర్తలకు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ప్రమాదం దేశంలో మరింతగా పెరుగుతోందన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, పెనుగొండ మండల కార్యదర్శి సూర్తిప్పి వెంకటేశ్వరరావు, పెనుమంట్ర మండల కార్యదర్శి కొలసాని శ్రీనివాస్, సుబ్బారావు, ఎస్ఎఎస్.శర్మ, ఎ.జయకుమారి, డి.విజయలక్ష్మి, గార రంగారావు, బళ్ల చినవీరభద్రం పాల్గొన్నారు.

వెంకటరత్నంకు నివాళి

ప్రజాశక్తి - తణుకు రూరల్

వేల్పూరు గ్రామాభివృద్ధి ప్రదాత, మార్గదర్శకులు అరిమిల్లి వెంకటరత్నం 8వ వర్ధంతి వేల్పూరులో మంగళవారం నిర్వహించారు. ముందుగా తాతారావు గృహానికి మాజీ ఎంఎల్ఎ అరిమిల్లి రాధాకృష్ణ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అరిమిల్లి వెంకటరత్నం వేల్పూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా, రైతు సంఘం అధ్యక్షులుగా, సర్పంచిగా అనేక బాధ్యతలు చేపట్టి వేల్పూరు గ్రామ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించారన్నారు. వేల్పూరు గ్రామానికి బైపాస్ రోడ్డు ఏర్పడిందంటే దానికి సంకల్పించిన వ్యక్తి అరిమిల్లి వెంకటరత్నం అన్నారు. అనంతరం గ్రామంలోని పేదలకు కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు. తణుకు అన్నా క్యాంటీన్ వద్ద, సంధ్య జ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అరిమిల్లి తాతారావు, గుణం మోహన్‌రావు, వెల్లూరి రమేష్ గ్రామ సర్పంచి విశ్వనాథ కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మలేరియా నివారణ అందరి బాధ్యత


పాలకొల్లు రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సిహెచ్ అగ్రహారంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం పిప్పర పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాశిపాడు ఆరోగ్య సహాయకులు నామాల రాజు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరికైనా చలి జ్వరం, తలపోటు, ఒంటి నొప్పులు ఉంటే మలేరియా గుర్తించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో యుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు దుర్గాభవాని, హెచ్‌పిఎల్‌హెచ్ పి.మాధురి, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని గణపవరం పిహెచ్‌సి డాక్టర్ పి.సంతోష్ నాయుడు, పి.కిరణమయ్యి తెలిపారు. మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ జాలాది విల్సన్ బాబు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమంట్ర: దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని లేనిపక్షంలో మలేరియా వచ్చే అవకాశం ఉందని ఆలమూరు పిహెచ్‌సి డాక్టర్లు ఎం.గంగునాయుడు, కె.ప్రదీప్‌కుమార్ తెలిపారు. మలేరియా దినోత్సవం సందర్భంగా పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు పిహెచ్‌సిల వద్ద మలేరియాపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాలకొల్లు : పట్టణ ఆరోగ్య కేంద్రం వీవర్స్ కాలనీ, బంగారువారి చెరువుగట్టు పరిధిలో మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాన్‌లియో, డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారమూ జరిగే ఫ్రైడే డ్రైడేలో ప్రజలందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉండి : మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉండి పిహెచ్‌సి వైద్యులు బి.సాయిచంద్ర అన్నారు. మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి చంద్ర మాట్లాడుతూ మలేరియా నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ ఆర్.కృష్ణకుమార్, శ్యామల, శ్రీదేవి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవసుధ, మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్షణరావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఆశాలత, అమృత, చైతన్య, శ్రావ్య పాల్గొన్నారు.

ఆచంట : ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలనపై కొడమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మలేరియా రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో స్ప్రే చేయించామన్నారు. ఈ ర్యాలీలో గ్రామ కార్యదర్శి హినా భాను, ఎంఎల్‌హెచ్ పి. రూపాంజని, రాశి, ఎఎన్‌ఎం పాల్గొన్నారు.

మొగల్తూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని వైద్యులు దినేష్ కుమార్ అన్నారు. మలేరియా నివారణ దినోత్సవాన్ని మొగల్తూరులోని పిహెచ్‌సి వైద్యులు దినేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఆర్.శ్రీనివాస్, ఎస్‌జె సత్యవతి, కిషోర్ పాల్గొన్నారు.

పాలకోడేరు : దోమల నివారణ ద్వారా జ్వరాలను నియంత్రించవచ్చని పాలకోడేరు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ రంగనాయుడు అన్నారు. మలేరియా దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో దోమలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగనాయుడు మాట్లాడారు. హెచ్‌ఒ సత్యనారాయణ, సూపర్‌వైజర్లు శంకర్, అయ్యప్ప శ్రీనివాస్, అమ్మాజీ, హెల్త్ అసిస్టెంట్లు గోపాలకృష్ణ, సుధాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్ల : కాళ్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.గులాబ్‌రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమతెరలు వాడాలని, నిల్వ నీటిని తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సిహెచ్‌ఒ దేవర విజయవతి, ఎంపిహెచ్ ఇఒలు హరి వెంకటేశ్వర్లు, విలియం హెన్రీ పాల్సన్, సూపర్‌వైజర్లు పంతగాని పరంజ్యోతి పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : ప్రపంచ మలేరియా దినోత్సవం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడ్డాలప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, డాక్టర్ జి.భవానీప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి నాయీ బ్రాహ్మణ క్రికెట్ పోటీలు

భీమవరం రూరల్ : భీమవరం డిఎన్‌ఆర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి నాయీ బ్రాహ్మణ క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. నిర్వాహకులు కోడూరి రామకృష్ణ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా నాయీ బ్రాహ్మణ క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నామని, సుమారు 14 జట్లు వచ్చాయని, ప్రస్తుతం లీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మ్యాచ్‌లు మూడో వారానికి చేరుకున్నాయని, తిరుపతి, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, విజయవాడ, భీమవరం, ఏలూరు జట్లు తలపడ్డాయని, మే 12న పోటీలు ముగుస్తాయని తెలిపారు. గెలుపొందిన వారికి రూ.30 వేలు, రన్నర్స్‌కు రూ.20 వేలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ కమిటీ సభ్యులు పాతర్లపల్లి చిన్న, భీమవరపు వెంకట్, ఏసు, సాయి, ప్రవీణ్, మనోహర్, మల్లేశ్వరరావు, సత్తిపండు, సూరి పాల్గొన్నారు.

పత్రికలు, ఛానెళ్లు చూడొద్దు : జెడ్‌పి చైర్మన్

పాలకొల్లు: రాష్ట్రంలో పత్రికలు, ఛానెల్స్ జగన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అందుకే ప్రజలు పత్రికలు, ఛానెల్స్ చూడొద్దని జెడ్‌పి చైర్మన్ కవురు శ్రీనివాస్ కోరారు. ఆయన కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. 2019లో ప్రజలు జగన్‌కు మద్దతు ఇచ్చినట్లు మరలా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నెల 7 నుంచి చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైందన్నారు. ప్రతి పక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఎస్‌సి కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, ఆక్వా అథారిటీ వైస్ ఇవడ్డి రఘురాం మాట్లాడారు.

అన్నాక్యాంటీన్ వద్ద అన్నదానం

తాడేపల్లిగూడెం: టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల మల్లికార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో తాలూకాఫీస్ సెంటర్లోని అన్నా క్యాంటీన్ వద్ద మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల జీవితాలను నాశనం చేయడమే కాకుండా సామాన్యుల పొట్ట కొట్టిందన్నారు. ఎన్‌ఆర్‌ఐలు, దాతలు ముందుకు రావాలన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తిరిగి అన్నాక్యాంటీన్‌ను మూడుపూటలా తెరిచి పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, పరిమి రవికుమార్, ముత్యాల సత్యనారాయణ, వాడపల్లి సుబ్బరాజు, గంధం సతీష్, శీలి వెంకటచలం పాల్గొన్నారు.


సర్పంచి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు

విస్సాకోడేరు సర్పంచి శ్రీనివాస్ సేవలు భేష్

పాలకోడేరు: విస్సాకోడేరు సర్పంచి బొల్ల శ్రీనివాస్ గ్రామానికి చేస్తున్న సేవలు అమోఘమని పలువురు వక్తలు కొనియాడారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో జిల్లా ఉత్తమ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా సర్పంచి బొల్ల శ్రీనివాస్ అందుకున్న నేపథ్యంలో స్థానిక సచివాలయంలో గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శ్రీనివాస్‌ను గ్రామస్తులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, వివిధ కుల సంఘాల నాయకులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వాలంటీర్లు పుష్ప కిరీటం పెట్టి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సర్పంచి శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఎంతో పాటు పడ్డారన్నారు. శ్రీనివాస్ గ్రామానికి అందించిన సేవలకు గుర్తుగా గ్రామానికి జిల్లా అవార్డు లభించడం, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. అవార్డు గ్రహీత సర్పంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేనని తెలిపార. అందరి సహకారంతో మరింత ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. ఈ అవార్డు కేవలం నా ఒక్కడికి సొంతం కాదని, అందరి ప్రోత్సాహంతో వచ్చిందని, దీనికి పేరుపేరునా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. అనంతరం సర్పంచి శ్రీనివాస్‌తో పాటు ఉప సర్పంచి కందుల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జార్జ్ ప్రసాద్, పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్‌లో జిల్లాలో మొదటి స్థానంలో నిల్చేందుకు తోడ్పాటునందించిన స్వాగతి ఏజెన్సీ నిర్వాహకులు ఎడ్వార్డ్, పారిశుధ్య కార్మికులకు సర్పంచి రూ.25 వేలు ప్రకటించి సర్పంచి చేతుల మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు పి. లక్ష్మీపతి, బోలం గాంధీ, కోఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డిఆర్ స్వర్ణలత, మాజీ సర్పంచులు పి.శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, చెల్లబోయిన పాపారావు, వైసిపి ముఖ్య నేతలు పిన్నమరాజు సహదేవరాజు, పిన్నమరాజు పృథ్వీరాజు, కోళ్ల ఫారం శ్రీనివాస్‌రాజు, సొసైటీ చైర్మన్ గెడ్డం జోషి, మాజీ చైర్మన్ చేబోలు బాలాజీ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తుల చంద్రరావు, అంజిబాబు, మాజీ ఎంపిటిసి కె.శ్రీను, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: తెలుగు తల్లి వాకర్స్ క్లబ్ వారి సహకారంతో సిరి ధాన్యాల అంబలి పంపిణీ కార్యక్రమాన్ని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్, డాక్టర్ నవ్య జీవన్ మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎ.రామకృష్ణ, అడ్వకేట్ జి.సుబ్బారావు విచ్చేశారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ పొట్టలో మంచి బ్యాక్టీరియా తయారవ్వాలంటే సిరి ధాన్యాల అంబలి వల్లే

సిరి ధాన్యాల అంబలి పంపిణీ

సాధ్యమన్నారు. ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ జి.భవానీ ప్రసాద్ మాట్లాడారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కోటి మరియమ్మ, భర్త: మండులు అను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. నాయొక్క E.C. పాస్‌పోర్టు నెంబర్: **X648458** గల పాస్‌పోర్టు తామరాడ నుండి పెనుగొండ వస్తుండగా మార్గ మద్యంలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కోటి మరియమ్మ
భర్త: మండులు, డో.నెం. 2-58/10,
చర్చ్ వీధి, తామరాడ,
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 95503 16419

దస్తావేజు పోయినది

ప॥గో॥జిల్లా, భీమవరం మండలం, కొవ్వాడ పుంత రోడ్, డో.నెం. 7-180, బైపాస్ రోడ్ గ్రామ కాపురస్తులు లేటు మహ్మద్ సుల్తాన్ షరీఫ్ గారి కుమారుడు మహ్మద్ ఆసిఫ్ పాషా అను నాకు చెందిన ది.06-04-2006 సం॥రం తేదీన భీమవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం.2172/2006 గా రిజిష్టరు కాబడినది. ఈ ఒరిజినల్ దస్తావేజు సంచిలో పెట్టుకొని ది.11-04-2023వ తేదీన మా ఇంటి నుండి భీమవరం 1వ పట్టణంలో గల జిరాక్సు సెంటర్ నందు జిరాక్సు తీయించు కొనుటకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సంచి పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాను.

మహ్మద్ ఆసిఫ్ పాషా
తండ్రి: సుల్తాన్ షరీఫ్, కొవ్వాడ పుంత.
సెల్: 98497 33477

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 401/2022
ఇన్ ఓ.ఎస్.నెం. 433/2022

బిట్వీన్:
రాటాల చిన్నసత్యనారాయణ ...వాది
Vs
దేవ బాలక్రిష్ణ ...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు మరియు ఆర్డర్-38, రూల్-5 సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం దాఖలు చేసిన పిటీషను నందు ప్రతివాది సమన్లు మరియు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి సమన్లు మరియు నోటీసులు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు చేయుటకు గాను ఉత్తర్వులు ఇచ్చినారు. కావున పై ప్రతివాది అయిన దేవ బాలక్రిష్ణ, తండ్రి: పోలారావు, వ్యాపారం, డో.నెం.2-36, జగన్నాధపురం, తాడేపల్లిగూడెం మండలం అను వారు **ది.12-05-2023 పై కోర్టులో ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు అయ్యి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ వారి ఆక్షేపణలు తెలియచేయగలరు.** లేని ఎడల వారి పరోక్షమున తీర్పు గావింతురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

తాడేపల్లిగూడెం, 25-4-23.
జి.కె.దుర్గాదేవి.
వాది తరుపు న్యాయవాది,
తాడేపల్లిగూడెం. సెల్: 99855 92776

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 595/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Katta Pravathi another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) కట్టా పార్వతి, భర్త: వీరవెంకట సత్యనారాయణ, హిందువు, స్త్రీ, 50 సం॥లు, డో.నెం. 29-4-33, పాలకొల్లు.
2) కట్టా పద్మావతి, భర్త: రాఘవులు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, డో.నెం. 5-93/1, అదవిపాలెం, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 538/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...Plaintiff
VS
Vemula Sangeetha another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) వేముల సంగీత, భర్త: శ్రీనివాస్, హిందువు, స్త్రీ, 45 సం॥లు, డో.నెం. 22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు.
2) వేముల శ్రీనివాస్, తండ్రి: భాస్కరరావు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 174/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Katta Padmavathi another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) కట్టా పద్మావతి, భర్త: రాఘవులు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, డో.నెం. 5-93/1, అదవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల యర్రయ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 277/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Pattisapu Rama Krishna another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) పట్టిసపు రామకృష్ణ, తండ్రిం వెంకన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, డో.నెం. 10-15/1బి, అదవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల ప్రసాద్, తండ్రి: వెంకటరత్నం, హిందువు, పురుషుడు, 60 సం॥లు, డో.నెం. 10-22/1, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 544/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...Plaintiff
VS
Pajjuri Venkatesh another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) పజ్జూరి వెంకటేశ్, తండ్రి: రామారావు, హిందువు, పురుషుడు, 45 సం॥లు, డో.నెం.22-5-7, బంగారు చెర్వుగట్టు, పాలకొల్లు.
2) పజ్జూరి పద్మ, భర్త: వెంకటేశ్, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం.22-5-7, బంగారు చెర్వుగట్టు, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
N.RAVI SHANKAR
Advocate, Tanuku.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 579/2021
బిట్వీన్:
వీర్ల పూర్ణిమ ...వాది/ పిటీషనరు
Vs
అడగర్ల వేంకట మురళి మోనీస్ వగైరాలు ...ప్రతివాదులు /రెస్పాండెంట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనరు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్
పై నెంబరు దావా ఓ.ఎస్.579/2021లో 3వ రెస్పాండెంటు అయిన భువనపల్లి గ్రామ కాపురస్తులు సంకు వేంకయ్య గారి కుమారుడు సంకు అమ్మిరాజు గారు శ్రీ కోర్టు వారు పై దావాలో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.10-05-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా **ది.10-05-2023 సం॥రం తేదీన రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
గాజుల గోపీకృష్ణ
యర్రంశెట్టి లక్ష్మిప్రసన్న రాణి
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 355/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Tholeti Dhamayanthi another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) తోలేటి దమయంతి, భర్త: నాగేశ్వరరావు, హిందువు, స్త్రీ, 45 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేముల సూర్య వంశీధర్, తండ్రి: చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 35 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 281/2021
ఓ.ఎస్.నెం. 579/2021
బిట్వీన్:
వీర్ల పూర్ణిమ ...వాది/ పిటీషనరు
Vs
అడగర్ల వేంకట మురళి మోనీస్ వగైరాలు ...ప్రతివాదులు /రెస్పాండెంట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనరు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్
పై నెంబరు దావా ఓ.ఎస్.579/2021లో 3వ రెస్పాండెంటు అయిన భువనపల్లి గ్రామ కాపురస్తులు సంకు వేంకయ్య గారి కుమారుడు సంకు అమ్మిరాజు గారు శ్రీ కోర్టు వారు పై దావాలో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.10-05-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా **ది.10-05-2023 సం॥రం తేదీన రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
గాజుల గోపీకృష్ణ
యర్రంశెట్టి లక్ష్మిప్రసన్న రాణి
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

In The Court Of The Special Magistrate :: Tanuku
C.C.No. 1110/2019
Between:
M/s. Syam Prasad Industries, Rep. by Muggalla Vara Prasad Babu.
...Petitioner /Complainent
AND
Kakaraparthi Satyanarayana, S/o. Venkateswara Rao, Male, 39 Yrs, C/o. Devarapalli Annavaram, R/o. Usulumarru (V), Peravali (M), W.G.Dist.
...Respondent /Accused
Notice Of Proclamation U/Sec. 82 of Cr.P.C
The complainent filed a case against you U/Sec. 138 of NI Act. In This case, You have not appeared before the Hon'ble Court till today Oversince the case was filed. later N.B.W. was issued against you and the same was also executed due to your non availebility. Due to which the Hon'ble Court passed an order of proclamation for your appearence. Upon which you are hereby directed to appear before the **Hon'ble Court on 17-05-2023 at about 10:30 A.M.** either inperson or through by an Advocate to answer the charge framed against you, failing which next step will follow.
PAMMI RAJESH ROSHAN
Tanuku, 21-4-23.
Advocate for the Complainant.
Cell: 91827 53434

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 361/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Pajjuri Rambabu another ...Defendant
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) పజ్జూరి రాంబాబు, తండ్రి: కోటేశ్వర, హిందువు, పురుషుడు, కంతేరు, H/o. అదవిపాలెం, యలమంచిలి మండలం.
2) పజ్జూరి రమేష్, తండ్రి: మల్లేశ్వరరావు, హిందువు, పురుషుడు, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.